గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 — హైదారాబాదు—దక్కన్. — REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౧౧ శనివారము. (౧౧ జూన్ ౧౯౨౭) { సంచిక ౧౧.



హాస్యలత

ఒకడు మితిమీరిన అప్పులుచేసెను. సాహుకారులు లాయరుద్వారా దావాలుతెచ్చిరి. న్యాయవాది అతనికి కోర్టువంక మూగివానివలె నుండుటకై ఆలోచన చెప్పెను. ఈ దావా విచారణలో [illegible] కొట్టివేయబడెను, న్యాయవాది ఫీజుకొఱకు అడిగెను. వాడు మూగివానివలె నటించి తప్పించుకొనెను.

న్యాయాధిపతి.—(నేరస్థునితో) ఇకముందు ఇట్టి పని చేయవని నమ్ముదును.

నేర.—ఏమండీ! మీరు కోర్టునుండి మార్చబడుదురా!

ఒకడు ఒక సీసా మిఠాయి కొనెను. అందులో వచ్చిన ఈగ గమనించెను.

అవి —(వర్తకునితో) మిఠాయిలో ఈగ వచ్చినది.

వర్త:—సీసమిఠాయిలో ఈగలు లేకరేమి ఏనుగులుండునా?

ఒక పల్లెటూరివాడు తనబంధువుల పత్రము వ్రాసి అర్ధణా తపాలాచీటి అంటించి పెట్టెలో వేసెను. పోస్టుమాస్టరు దాని ఇంకొక అర్ధణా చీటి అంటించుమనెను.

పల్లె:—ఏమండీ! ఇంకొకచీటి అంటించిన బరువు హెచ్చుకదా.

ఒక గ్రామవాసి రైలుబండిలో నున్నపుడు టిక్కెటుండెను. వాడొకసారి స్టేషనుకువచ్చి టిక్కెటు కొని రైలుబండి వచ్చుట కాలస్యమయినందున స్టేషనులో పరుండెను. కొంత సేపటికి బండివచ్చెను. బండి పోవుసమయమున వాడు లేచి ఎక్కుటకై ప్రయత్నించెను. అధికారులు నడచుచున్న బండిపై ఎక్కకూడదని వారించిరి.

వాడు:—ఇదేమి అన్యాయము! రైలుబండి వచ్చు వరకు [illegible] నిలుచుచుండ మీరెక్కనివ్వకేమిటి!

ఒక రాజుగారి కొలువున ప్రాంతాధికారి తాకడు మరణించెనని వదంతులు కల్పించిరి. అధికారి తెలిసి రాజు సన్నిధికివచ్చి తాను బ్రతికియున్నానని విన్నవించెను. రాజు "చచ్చినవాడు బ్రతుకునా! ఇది అబద్ధము" అని సెలవిచ్చెను.

రామయ్య:—పత్రికలో ఖ్యాతిగాంచుటెట్లు?

కామయ్య—సర్వము దేశకార్యము చేసి దేశాభ్యుదయమునకై పాటుపడుట చేతను, తరుచుగా దేశీయనాయకుల కూలవాదుట చేతను, గొప్ప గొప్ప నేరములు చేయుట చేతను పత్రికల్లో పెద్ద అక్షరాల్లో పేరు ప్రకటింపబడును.

తండ్రి.—బుట్టలోని పండ్లేమయినవి.

కొడుకు:—నాకేమిగుర్తు

తండ్రి.—నిజము చెప్పు లేకున్న చావగొట్టెదను

కొడుకు —నేనొకటి తినలేదు ఇదినిజము.

కాంతయ్య:—పత్రికలు ఉచితముగా చదువుటెట్లు

శ్రీనివాసయ్య:—కొందరు [illegible] ప్రతులు కోరుచుందురు. అది వచ్చిన పిదప చందాదారుగ చేర్చుకొనుటకై వ్రాయవలయును. వి. పి. పంపినపుడు గ్రామములో లేదని వ్రాయించవలయును. ఓటు పత్రిక ఆగిపోకుండ చందా మున్నర్థం చేసెదనని వ్రాయవలయును. ఈరీతి కొంతకాలము పత్రిక ఉచితముగ చదువవచ్చును.

విమల:—స్త్రీసమాజమునకు వ్యాప్తియేమి?

కమల.—విహారయనము.

విమల —అదెట్లు?

కమల —ఒకటా దేశసంచారము చేయుదురు. కొందరు కష్టములో [illegible]

విమల —అందుకేనా మనదేశంలో సోదరులందరు విక్రములయినారు.

నిజాం రాష్ట్ర హిందూసంఘ
సంవత్సర మహాసభ

౬, ౭ అమర్దాదు (౧౩, ౧౪, జూను) తేదులయందు
శ్రీమతి సరళాదేవి చౌధురాణి బి. ఎ. గారి
అధ్యక్షతక్రింద జరుగును.
ఎల్లరు విచ్చేయ ప్రార్థితులు.

రామచంద్రనాయకు ఎం. ఏ. బారిష్టర్
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

సమాలోచనము

వేదములసందేశము

మనపూర్వులు ఏకమత్యముతో నుండిరి వారిలో ప్రస్తుతమున్న చీలికలు లేకుండెను పరస్పర వివాహములకును, భోజనపానీయములకును, అభ్యంతరములు లేకుండెను.

స్త్రీనికూడ పురుషునివలె అన్ని హక్కులు సంఘమునందు కలదిగా చూడబడియెను వేదకాలమున స్త్రీకి చాల గౌరవముండెను బాల్యమునందు వివాహము చేయబడకుండెను. యౌవనురాలైనపిదప తనకిష్టమువచ్చిన పురుషుని వివాహమాడుటకు స్వాతంత్ర్యము కలదియైయుండెను అపె గృహలక్ష్మి, గృహకార్యములన్నియు ఆమె నిర్వహించుచుండెను, భర్తతో కూడి యజ్ఞములను (పంచయజ్ఞములు) సలుపుచుండెను స్త్రీలు ఋషులుకూడగల్గిరి ఘోషా, లోపముద్ర, విశ్వావర, వేదఋక్కుల చెప్పియున్నారు యజ్ఞమునందు హోత్రి ధర్మముకూడ నెరవేర్చియున్నారు

మనపూర్వులు స్వాతంత్ర్యప్రియులు వారు రాజ్యాంగ విధానమును తామే తయారుచేయుచుండిరి రాజావారిచే ఎన్నుకొనబడుచుండెను రాజ్యభారము నిర్వహించువారి ఖర్చులనుగాను వారు సంతోషముగ పన్నులు చెల్లించుచుండిరి రాజు నిరంకుశముగ పాలించినను చట్టవిరుద్ధముగ నడచినను అతనిని తొలగించువారు

మనమిశ్రజా విధానము ప్రవేశపెట్టి అంధ్యవిజ్ఞానమును పురస్కరించవచ్చును బౌద్ధమత ప్రచారకులు దేశాటనముచేసి అద్దాని ప్రచారము గావించియున్నారు ఋగ్వేదకాలమున పాణులు, వణిజులు వ్యాపారులు ఆకాలమున తెలిసియుండిన ప్రపంచము నందలి భాగములకు పోవుచుండిన చుట్టివచ్చియున్నారు విదేశములనుండి ధనము తెచ్చి స్వదేశమునందు చేర్చినట్లు ఋగ్వేదమునందు చెప్పబడియున్నది దక్షిణమునను, మెసపొటేమియా, ఫినీషియా, ఈజిప్టు రాజ్యములయందు ఆర్యవిజ్ఞానము వ్యాపింప జేయబడినది

ముఖ్యముగ మన మెవరమో ప్రస్తుతము తెలిసికొనవలసియున్నది బ్రాహ్మణతేజముచే మన ఆత్మల నుద్ధరించవలసి యున్నది దీనివలననే మనుష్యకోటి మైత్రియు కలిగి ప్రపంచోద్ధరణమునకు కారణమగును అన్నివస్తువులయందు పరమేశ్వరుడనియు, అన్నివస్తువులు పరమాత్మమయమనియు, తెలిసికొనుటకు నేర్చుకొనవలయును పరమాత్మునిపైగల మనప్రేమ ప్రపంచమువలె విశాలమైనదిగ నుండవలయును. రంగుభేదమును, జాతిభేదమును, పాటించకూడదు జీవితము అన్నిరూపములయందు ప్రేమించవలయును బుద్ధునివలె మన కర్మలను, మనస్సును, జీవరాసుల మేలుకొరకు అర్పించవలయును. పూర్వ ఋషులీవిషయమై పాటుబడియున్నారు ఇప్పుడుకూడ కొందరు మహాపురుషులాదీతి పాటుబడుచున్నారు

(వేదిక్ మాగజైన్)

భారతదేశము క్షామ వాటిక

భారత దేశమునకు రాజ్యాంగ విధానమే కాక అభివృద్ధికరములగు ఇతర విషయములు కూడ కావలసి యున్నవి పరిపాలనా విధానమెంత శ్రేయస్కరముగ నుండినను భారతదేశము బీదగాన అభివృద్ధి జెందక అట్టే హీనదశయం దుండును

పూర్వము భారతదేశము భాగ్యవంతముగ నుండెను ఇప్పుడు కూడలేదు కోట్లకొలది జనులు అన్నము లేక మలమల మాడుచున్నారు జనసంఖ్య యందలి సగము భాగమున కొకదినమైనను పొట్టనిండ కూడు లభించదు కనుక యీ విషయమిత పోనాడుటకై ప్రయత్నించవలయును దీనివలన వయస్సు పరిమితి క్షీణించుటకు కూడ కారణమగుచున్నది మనుజులు దిగజిన క్రమము పాటించుచున్న, బలహీనులుగ అగుచున్నారు వారతిను వీర్యమును పోగొట్టుకొనుటచే సర్వవ్యాధుల పాలగుచున్నారు ప్రస్తుతము భారతీయుల ఆయుఃపరిమితి ౨౩ సంవత్సరములు ఇంగ్లండునందు ౫౧ ౫, అమెరికానందు ౫౦ ౨, ఫ్రాన్సునందు ౪౭ ౪, జర్మనీయందు ౪౭ ౪, ఇటలీయందు ౪౭ ౧, జపానునందు ౪౪ ౨ గలదు. దీనివలన శిశువులమరణములు హెచ్చుగనున్నట్లును, భార్యాభర్తలు సుఖసమృద్ధము లోపించుచున్నట్లును తెలియుచున్నది మొత్తముమీదమన దేశమునందు మరణసంఖ్య ప్రతియేటికి ౩౦ ఇతరదేశములందు దీనిలో సగముకన్న తక్కువయున్నట్లు విశేషగణాంకలవలన తెలియుచున్నది

[దివాలంటమర్]

బుద్ధుని ఆదర్శము

బుద్ధుడు మనుష్యకోటిని ప్రేమించుటయేగాక సర్వభూతములను, వృక్షములను, మొక్కలను ప్రేమించినాడు ఈశ్వరసృష్టి అతనిబంధువులు అతడు అన్నిటియందును తన స్వరూపము గాంచుచుండెను

ప్రతిమనుజుడు ప్రేమించుచున్నాడు కాని ఎవరిని? తన సోదరులను, సోదరీమణులను, భార్యాపుత్రాదులను అతడు తనకు సంబంధించిన వారినే ప్రేమించును మనుజుని యొక్క ఈప్రేమ తనపిల్లలు— సంసారము—సంఘము—జాతి—నుండి మానవుల మేలుకే నుండును కాని బుద్ధుని ఆదర్శ మంతకన్న గొప్పది. అతని వాత్సల్యము సృష్టి యంతటను వ్యాపించియుండెను

ప్రపంచమునందు ప్రేమతోపాటు, అహింసకూడగలదు కనుక బుద్ధుడు అహింసాయుతమైన సార్వత్రిక ప్రేమకు స్థానమొసంగవలయునని బోధించెను.

(మహాబోధి)

జర్మనీ. ఇండియా

౧౯౨౫—౨౬ సంవత్సరమున జర్మని విశ్వవిద్యాలయములందు చేరిన విద్యార్థుల సంఖ్య ౫౨౨౨౨, విద్యార్థినులు ఒకరారే గత వత్సరముల యందింతమందివిద్యార్థులుకు, విద్యార్థినులు చేరియుండలేదు ఈరీతి ప్రతిసంవత్సరము విద్యార్థుల సంఖ్య హెచ్చినది జర్మని దేశీయులు తమ జాతి ఆరోగ్యమును, పరిశ్రమలయందు నైపుణ్యమును, విదేశ సంబంధములు పెంచుటకై కృషిసలుపుటయేగాక, విదేశ వాణిజ్యమునందును, గత మహాసంగ్రామము కాలము నాటికన్న హెచ్చుకృషి సలుపుచున్నారు

అందుచేతనే మరణసంఖ్య తగ్గియుండి జననసంఖ్య హెచ్చుచున్నది వారు పైన సూచించిన విషయములందెక్కువ సామర్థ్యముగలవారగుచున్నారు

పై విషయములను భారతదేశముతో పోల్చి చూచిన ఎంతో భేదము గాన్పించును, హైస్కూలు విద్యావిధానము జర్మనీదేశము కంటెకన్న తగ్గియున్నది ఇంగ్లీషు బ్రిటిషు ప్రభుత్వమును, రాజకీయనాయకులును, విద్యాధికారులును, ప్రజలును బాధ్యులు. ఇరువదిరెట్లు భారతదేశము జనసంఖ్య జర్మని కన్న అధికమగుచున్నను హెచ్చుగనున్నది విద్యావిధానము జర్మనీతో సరిసమానమున్న నాలుగు అఖిల విద్యార్థులుండియు విశ్వవిద్యాలయముల యందుండవలసినవిద్యార్థుల సంఖ్య ౨౦౦ రెట్లుండవలయును కాని ఈ దశలోనున్నదేను, ఇరువదిరెట్లు భారతదేశమున వైద్యుల సంఖ్య జర్మనీకన్న రెండింతలు హెచ్చియుండి ఇతర నాగరిక దేశములకన్న భారతదేశమున వైద్యవిద్య హెచ్చుగ వ్యాపించవలసియున్నది దేశమునకు తగిన వైద్యులు లేరని తేలియున్నది రాజకీయవాదులకును మరువరాదు భారత ప్రభుత్వము వల్లనే వ్యాపారము చక్కగా సాగించుచున్నది వారు అలో గల రోగములు కుదుర్చుటకు తగు వైద్యులేరు కాన వల్లనుండు వాడులని ప్రచారము గావించుచున్నారు జర్మని దేశమువలె గావలయునన్న కనీసము ౩౦ వేల వైద్యవిద్యార్థులు భారతదేశమున నుండవలయును. నాలుగవది మన విశ్వవిద్యాలయములందు పరిశ్రమల శాఖకు జరుపు విద్యార్థులు జర్మని దేశముకన్న అయిదింతలు కావలసియున్నారు ప్రస్తుత మట్లు లేదు కావలెను.

(కలకత్తా రివ్యూ)

కళావంతుల సభలు

హైదరాబాదునందు దక్కన్ హ్యూమన్ సేవా సమితి పక్షమున ౧౯-౫-౨౭ తేదీన రెడ్డిబోర్డింగు నందున విద్యార్థులకై శ్రీయుత వారణాసి సుబ్బారావు పంతులుగారి అధ్యక్షత క్రింద సంఘ సంస్కరణమను విషయములోను, ౨౦-౫ తేదీన గౌలిగూడెమందు వివేకవర్ధని నాటకశాలయందు శ్రీయుత యం. గోవిందరావుగారి యుపన్యాసమును, ౨౧-౫ తేదీన శ్రీయుత మాడపాటి హనుమంతరావు పంతులుగారి యాధిపత్యమున కళావంతుల యభివృద్ధి నిమిత్తము సభలు గావింపబడినవి. ఏతత్ సభలందు సదరు మానవ సేవాసమితి వారిచే ఆహ్వానింపబడిన శ్రీయుత గుంటూరు కళావంతుల విద్యాసంఘము నకు అధ్యక్షులైన గుడిసేవ సుబ్బయ్యగారును కళావంతుల ఆంధ్రదేశ సంస్కరణసభకు కార్యదర్శిగానున్న భాస్కర ఈశ్వరుడుగారును ముఖ్యోపన్యాసకులుగాను తదితర స్వసాంఘిక సోదరుల వలనను, యితర సాంఘికులవలను యీ సాంఘికాభివృద్ధికై యుత్సాహపూరితులగు యితర ప్రముఖుల యుపన్యాసములచే సభలు జయప్రదముగా ముగిసినవి.

సదరు సభల సమయమున శ్రీయుత గుడిసేవ సుబ్బయ్యగారు, యువతులు పవిత్ర హృదయులై దేశౌన్నత్యమునకు మార్గదర్శకులగుదురనియు, పూర్వకాలమున స్త్రీల గౌరవపరచిన శ్రేయము గలుగు ననియు కాలము ననుసరించి ఆచారములు మార్పుగాంచుచున్నవనియు, పురుషుల భోగము కొరకు స్త్రీలకు వ్యభిచారిణులుగా నొక జాతి నేర్పరచుట స్త్రీల నగౌరవ పరచుట యనియు, శిశువులకు విద్య గరపుటకు స్త్రీలు కారణులనియు, అందుచే స్త్రీలు పురుషులకు మాతృతుల్యులే గాక గురుతుల్యులనియు, ప్రతివారును వేశ్యా స్త్రీని మాతృసమానముగా జూచుట ముఖ్యావసరమనియు, వానిని నీచవృత్తినుండి తప్పించుట యువకుల హస్తగతమై యున్నదనియు, నాటక ప్రదర్శనములలో స్త్రీపాత్రలు సాధారణముగా వ్యభిచారిణులే యుందురనియు, పోతరాజని, ఎల్లిగాని వ్యభిచార వృత్తిలో నుంచిజూచి అమెను పాతివ్రత్యము గాచి, తాను ఆత్మ హత్య గావించికొను నటి పౌరుషముగల పురుషులు స్త్రీలు డబ్బుకై మానమును గోల్పోవ జూచుచుండుట మిగుల విచారమనియు, యువకులందరు తమ తమ గ్రామములలో వివాహాదిశుభ కార్యములలో సాని మేళములను రూపుమాపుటకు పాటుపడ వలయుననియు, సానిమేళములుగల శుభకార్యములు అశుభ కార్యములుగా జూడవలయుననియు, యితర సాంఘికుల సభలలో యీజాతికి సంబంధించిన తీర్మానములు చేయించి అమలు జరిపించవలయుననియు తగిన ప్రయోగము వలన యీసాంఘిక సంస్కరణమంత హెచ్చుకాగలదనియు యుపన్యసించిరి.

వేశ్యల వృత్తి కీలములచే యువకులు ఆకర్షింపబడు చున్నారనియు, దేశమందు నొక ప్రత్యేక జాతి అపవిత్రముగా నున్నచో తానును అపవిత్రముగా నుండినట్లు తలంచవలయు ననియు, ఆంధ్ర దేశమున యీ సంఘ సంస్కరణకై యువకులు పాటుపడు చుండుట మిగుల శ్లాఘనీయమనియు, పూర్వ గాథల వలనను యిప్పటికిని, వేశ్యలు ఋషుల తపస్సును భంగ మొనర్చుటకు మొదలగు నీచ కార్యములకై కారకులగు చున్నారనియు, భారత దేశమందు యిట్టి నీతి బాహ్యులుండుట శ్రేయోదాయకము గాదనియు, వీరి యభివృద్ధికి ముఖ్య కారణము వీరి భావి సంతతిని బాగొనర్చుటయే కర్తవ్యమనియు, పశ్చిమ గోదావరి జిల్లాలో ఆచంట గ్రామమందుగల దేవాలయము లోగల శిలా శాసనము వలన, దేవాలయములలో, అన్ని జాతుల వారినుండియు, కన్యలను తలిదండ్రులచే మడిమాన్యముల నొసంగబడి దేవదాసీలుగా నుంచబడు యాచారము గోచరించుచున్న దనియు, దేవాలయ ధర్మ కర్తలు నీతి విదూరులై ప్రస్తుతమున యీ స్త్రీలను పెక్కు యిడుముల నొందించు చుండిరనియు, దేవాలయ నౌకరీ యినాముల గూర్చి మద్రాసు గవర్నమెంటు వారితో తగిన సౌకర్యములను ప్రార్థించు చుంటిమనియు, యిప్పుడు సలుపు వృత్తిని యభివృద్ధి నొందించుచున్న దనియు, సాని మేళముల విసర్జింప వలయు ననియు, యీ సాంఘిక బాలికలకు వివాహములును, బాలురకు విద్యచేతను యీ జాతి యభివృద్ధి కాగల దనియు యీ జాతి అభ్యుదయమే దేశౌన్నత్యమనియు, శ్రీయుత భాస్కర ఈశ్వరుడుగారుపన్యసించిరి.

శ్రీయుత యస్. శ్యామరావుగారు నిజాము రాష్ట్రమున యీ సాంఘిక యభివృద్ధి కావలెనన్న రెడ్డి యువకులపైననే యున్నదనియు, రెడ్డి సోదరులు తమ గృహములలోగల దాసీ జనుల సంతతిని తిరిగి వ్యభిచారిణులైన స్త్రీలుగా నుంచక వారి వారి సంతానమునకు వివాహములు జేసి వారిని యీకాలపు రంభా యూర్వశులను జేయకుందురనియు, పూర్వపు కవుల వలెగాక ప్రస్తుతపు కవిశ్రేష్ఠులు, యీజాతి స్త్రీలను పొగడ్తలతో ముంచి నూతనముగా వారు రచియించు గ్రంథ రాజములలో యీజాతికి అభివృద్ధి గలుగు విషయములు వ్రాయుట సమంజసమనియు, ప్రస్తుతమునగల యింటింటి యిండ్లు, వీధి వీధి సంభోగ్యముల శుభము కొరకు యిండ్లుగా నుండుట శ్రేయోదాయక మనియు, యీసాంఘిక స్త్రీలయు అభివృద్ధియు, అన్ని జాతులపైన ఆధార భూతమై యున్నదనియు, యిప్పుడు యీజాతిని అఘోరముగా బాధించు చున్నదనియు, వ్యభిచార దోషమును మాన్పజాలమ్మ గాని, వ్యభిచారమునకై నున్న యొక జాతిని సంస్కరించుట ముఖ్య కర్తవ్యమనియు, సదరు మానవ సేవాసమితి వారిచే ప్రచురింపబడిన "రాధ కృష్ణ" అను వేశ్యాస్త్రీ చరిత్రము, నాటి ప్రాతివ్రత్యము విపులముగా, శ్రోతల మనస్సు కరిగింపు నట్లు ప్రబోధించిరి.

శ్రీయుత వీర రాఘవయ్యగారు స్త్రీలను గౌరవించినచోట పురుషులకు అభివృద్ధి గలదనియు స్త్రీలను అగౌరవపరచిన కర్మభ్రష్టులనియు, నిష్ప్రయోజనము లనియు, వ్యభిచారము పెరిగి యీజాతి స్త్రీలను అగౌరవ పరచుట దేశ కళంకమనియు, దండకారణ్యములు మానవ స్త్రీలనియు, దేవతలు నొందరనియు దేవస్థానము లనాచారముల నేకములలో ఆస్తి విధముల దేవాలయ నిషిద్ధ దేవతావలి యైయుండరనియు, వారు వ్యభిచారిణులు గారనియు, యీ వేశ్యా స్త్రీలు రానురాను దేవనాయకులు నీతివిదూరులు కాగా వీరును నీతిని కోల్పోయి అవి నీతికి పాల్పబడి యిట్టి కళంక మునకు లేరు పురుషులైరనియు, మిత్రావరుణులు ఊర్వశి వలన వసిష్ఠ అగస్త్యులను బడసి వారిని తమ స్వపుత్రులుగా భావించి వారిని తమ జాతికి జెందించుకొని జ్ఞానమొసంగి బ్రహ్మత్వ మొసంగిరనియు, అలాగున నే యిప్పటి వేశ్యాలోలురు తమ యిప్పుడు కత్తెలను గాంధర్వ విధిని పరిణయమాడి వారి వలన గలిగిన సంతానమును తమ స్వసంతానముగా భావించి తమ జాతి వారికి చెందించుకొన వలయుననియు, ఇట్లాచరించు టచే కొంత కాలమునకు యీజాతి వ్యభిచారము పేరు టయూపు మాపుననియు నుపన్యసించిరి.

తరువాతను యితర సాంఘికులలో ముఖ్యులును యీ సాంఘికోద్ధారకాభిలాషులును అగు బ్రహ్మశ్రీ వెంకటరమణ కవిగారు పూర్వ కాలములో మహారాజులు భోగము కొరకై యీ జాతి స్త్రీలను నేర్పరచుకొనిరనియు, జాతి హీనతయే జీవ హైన్యమునకు కారణమనియు, ముఖ్యముగా యితర జాతులవారు నీతితప్పి వ్యభిచారులై యీ జాతిలో జేరుచున్నారనియు, చాల కాలమునుండి యీజాతి పురుషులు యీజాతి అవినీతిని ఖండించి విద్దుకొనక వారికంటే హీనులయిరనియు, యిప్పుడు వారు జాత్యోద్ధరణకు గడంగుటచే తప్పక యీజాతి కళంకమునుండి కౌన్నత్య మొందగలదనియు, కావున వారి ననుసరించి ననికులు తమ గృహముల శుభకార్యముల యందు మేళములను విముఖులను జేయుటకు పూనుకొన వలయుననియు, యువకులు వేశ్యను తమ సౌఖ్యము కొరకు స్పృశింప లేదని గ్రహించుట శ్రేయోదాయకమనియు, యుద్బోధించిరి.

హైదరాబాదు సకలగారైన శ్రీయుత. రామచంద్రరావుగారు, యీజాతివారి సంఖ్య యీ నిజాము రాష్ట్రమున ఎంత అభివృద్ధిలో నున్నదియో కనిపెట్టుట జరిగి వినిపించి, యీ దేశమున యింతవరకు స్త్రీలు అగౌరవమును పొందుట దేశారిష్టమనియు, యీజాతి త్వరలో నభివృద్ధినొందక కోరుచు హిందీలో నుపన్యసించిరి.

పిమ్మట నందిపిఱ్ఱ పంచాదేవప్పగారు పవిత్ర వతీలములలో వ్యభిచారము దూష్యమనియు, ఈజాతివారి తమ సోదరీ లుగాను, తల్లులుగాను గ్రహించినవారి మనవెంటులబడ్డ డునో అట్టి వారి యువహాన మొట్టమొదట యందుచుండునో యుద్యమము గ్రహించవలెననియు, యీజాతి యభివృద్ధి వలనడి మన దేశమునకుకూడ సర్వతోముఖ వృద్ధి కలిగి భాగ్యము నొందుదుమనియు ప్రశ్నించిరి.

రెడ్డి బోర్డింగునందు అధ్యక్షులుగానున్న శ్రీయుత వారణాసి సుబ్బారావు పంతులుగారు యీసాంఘిక సభా నిర్వాహకులు యువకులకును దేశోద్యమకారులకును

ముఖ్యావసరముగా గ్రహింపదగిన దనియును, స్థానిక మేళములను వెళ్లకుండుటయే గాక వారి గృహములు గలవీధులనైనను తొంగిచూడకుండుట శ్లాఘనీయమనియు యీ స్థానిక మేళములు పెద్దల పట్టుదలలచే యువకులు చెడుచున్నారనియు, ప్రయత్నము వలన యిట్టి సాంఘిక దురాచారములు తొలగించ వచ్చుననియు బోధించిరి.

వివేకవర్ధని హాలులో శ్రీయుత గోవిందరావుగారు వీరిజాతి శ్రేయస్సునకు దేశము ముఖ్యముగా ఆధారపడియున్నదనియు, వీరి యభివృద్ధిచే దేశము కళంకరాహిత్యము కాగలదనియు, వీరి యభివృద్ధి ప్రతిజాతి యొక్కయు అభివృద్ధియనియు యుపన్యసించిరి.

శ్రీకృష్ణదేవరాయల తెలుగు లైబ్రరీలో శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు అధ్యక్షులుగానుండ బ్రిటీషు ఆంధ్రదేశము నుండి వచ్చిన యుపన్యాసకుల ఆగమనమునకు కారణభూతులైన దక్కన్ మానవ సేవాసమితివారి సానుభూతి మిగుల శ్లాఘనీయమనియు యీ నిజాము దేశమందు ముఖ్యముగా సికింద్రాబాదు నందు మాత్రమే సాంఘికాభివృద్ధి గలిగ ననియు, ఈజాతిసంస్కరణము పైననే దేశము యొక్క నైతిక జీవితము ఆధారపడి యున్నదనియు, వ్యభిచారమే వృత్తిగానుండుట మిగుల ఖేదమనియు, హైదరాబాదు యిప్పటికిని స్త్రీ భోగమున మునిగియున్నదనియు, వీరు ప్రస్తుతము సామసట్టి అవినీతి పాటలు రాధాకృష్ణుల పైనుంచి కొంతపరకవి వలనవిడ్డుకొను నటుల భావించుచున్నారనియు, మధ్యకాలపు కవులు వీరిని పూజించువృత్తి వర్తించుట మన దురదృష్టమనియు, ఈ దుర్వృత్తిని నిర్మూలించుటకు ప్రభుత్వము వారును, స్వసాంఘికులును, యితర జాతులవారును యువకుల వలనను, సంస్కరింప బడవలెననియు నుపన్యసించిరి.

ఆంధ్రదేశమునుండి ఆహ్వానింపబడిన యుపన్యాసకులు ౨౬ వ తేది మెయిలులో సికింద్రాబాదునుండి స్వస్థానముల కేగిరి.

సంఘసంస్కార మహాసభ

అధ్యక్షురాలు

శ్రీమతి సరళాదేవి చౌదురాణిగారు బి. ఏ.

ఆదివారము ఉదయము ౮ గంటలకు బెజవాడమెయిలులో

నాంపల్లిస్టేషనులో దిగెదరు.

ఆంధ్ర స్త్రీలు పురుషులు అందరును స్టేషనువద్ద ఆమెను దర్శించి గౌరవించుట ఉత్తమము

స్థానిక వృత్తాంతములు

ఎంజన్ డీకొనుట

గత మంగళవారము నాడు ౧౦౨ నెంబరు లోకలు ఎంజన్ డీకొనుటచే రెండు డబ్బాలు ధ్వంసమయినవి. అందు ప్రయాణికులు లేకుండిరి. దీని కారణము రైల్వే అధికారులు విచారించుచున్నారు.

రాజా ప్రతాపగిర్జి బహదురు

వీరికి ఇండియా ప్రభుత్వము వారిచే 'రాజా' బిరుదమొసంగబడుటచే వివేకవర్ధని పాఠశాలకు సెలవొసంగబడెను. రాజాగారు విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టిరి.

సహకార సంఘ సమావేశము

కార్యక్రమము

౭ అమర్దాదు సోమవారము. ఉదయము ౮-౩౦ నుండి ౧౧-౩౦ వరకు.

౧. సన్మాన సంఘాధ్యక్షుని స్వాగతోపన్యాసము.

౨. అధ్యక్ష ఎన్నిక.

౩. అధ్యక్షుల ప్రారంభోపన్యాసము.

సాయంత్రము ౩ నుండి ౬ వరకు విషయ నిర్ధారణ సభజరుగును.

౮ అమర్దాదు మంగళవారము ఉదయము ౮-౩౦ నుండి ౧౧-౩౦ వరకు.

౧. తీర్మానము లామోదించుట.

౧. సాయంత్రము ౩ నుండి ౬ వరకు

౧. తీర్మానము లామోదించుట.

సాయంత్రము ౬ నుండి ౮ వరకు యుక్షిత్ దీపముద్వారా సహకార సంఘముల చిత్రపటములు చూపబడును.

హైస్కూలు లీవింగు సర్టిఫికేటు పరీక్షా ఫలితము

అనుబంధము.

(దిగువ అభ్యర్థులందరును రెండవ తరగతి యందు తీర్ణులయినారు).

గవర్నమెంటు హైస్కూలు చదరుఘాటు

౨౨, ౪౦, ౪౪, ౪౫, ౪౭, ౨౪.

గవర్నమెంటు సిటీకాలేజి

౧౦౨, ౧౨౩, ౧౨౫, ౧౨౮, ౧౩౮, ౧౪౭, ౧౫౭, ౧౬౩.

గవర్నమెంటు హైస్కూలు గుల్బర్గా

౧౭౪

ఇస్లామియా హైస్కూలు సికింద్రాబాదు

౨౩౭

మహబూబు కాలేజి సికింద్రాబాదు

౨౫౩, ౨౬౬, ౨౭౮, ౨౯౧.

ప్రభుత్వ కార్యాలయములు

అమర్దాదు ౧ తేదినుండి అన్ని ప్రభుత్వ కార్యాలయములు ౧౧ గం॥ నుండి ౫ వరకు తెరువబడుచున్నవి. పాఠశాలలు తెరువబడినవి.

వైదర్భ సాహిత్యసమ్మేళనము

౪-౮-౩౯

హైదరాబాదులోని ప్రేమథియేటరులో సాయంత్రము ౪ గంటలవేళ సమ్మేళనము ఆరంభమయ్యెను. సుమారు ౬౦౦ మంది ప్రతినిధులును ప్రేక్షకులును వచ్చిరి. ఆరంభమున ప్రార్థన, స్వాగతగీతములు జరిగినవి. రాజేశ్వరకవి పద్యములు చదివెను. స్వాగతాధ్యక్షులు మూర్తి కేశవరావుగారి స్వాగతోపన్యాసమైన తరువాత, రావుబహద్దరు చింతామణిరావు వైద్య ఎం. ఏ. ఎల్ ఎల్. బి. గారిని అధ్యక్షులుగా ఎన్నుకొనుచు, శ్రీయుతులు గిరిరావుఅన్నా, రామచంద్ర నాయక, దత్తోపంత్ పసోళ్ళి రంగనాథముగారు ప్రసంగించిరి. పిమ్మట అధ్యక్షులు గంటసేపటికంటె ఎక్కువకాలము మనోహరముగ నుపన్యసించిరి. తరువాత వైదర్భ సాహిత్య సంఘముయొక్క నివేదికను శ్రీయుత కాశీనాథరావు వైద్య ఎం. ఏ ఎల్ ఎల్ బి. గారు చదివిరి. నాందేడు వాస్తవ్యులగు మహాజని కవిగారు మనోహరగీతములను చదివిరి. రాజేశ్వరకవి ,,శనివారవాడ'' యొక్క ప్రస్తుతస్థితిని జాలికరముగ వర్ణించు పద్యములు వినిపించిరి. సంగీతముతో సభ ముగిసెను.

రాత్రి ౯గంటలకు దేశభక్త వామనరావుగారి యింట విషయ నిర్ధారణ సభ జరుగుననియు నేడు శనివారము ఉదయము సమ్మేళనసభ ౭॥౦ గంటలకారంభమగుననియు ప్రకటింపబడెను.

సంఘసంస్కార మహాసభ

ఆదివారము ౨౯-౭-౨౯ నాడు సాయంత్రము ౩॥ గంటలనుండి ప్రేమథియేటరులో ఆరంభమగును. ప్రతినిధుల టిక్కట్లు థియేటరువద్దను, నిజాంవిజయ పత్రికా కార్యాలయమునందును దొరకును. ప్రేక్షకులకు టిక్కెట్లు అవసరములేదు.

అధ్యక్షురాలగు శ్రీమతి సరళాదేవి గారు బెజవాడనుండి వచ్చుమెయిలులో ఆదివారముదయము ౮॥౦ గంటలకు నాంపల్లి స్టేషనులో దిగగలరు. స్టేషనువద్దకు పురప్రముఖులు శ్రీదేవిగారి మెరవణికి సిద్ధముగానుందురు. స్త్రీలును చాల మందియుండుట ఉత్తమము.

తేనటీగ కన్నులు

మగ ఈగకు ౧౩, ౦౦౦ కన్నులును, గూటి యందు పనిచేయు ఈగకు ౬, ౩౦౦ కన్నులును, రాణి ఈగకు ౪, ౯౦౦ కన్నులు కలవనియు ఒక శాస్త్రజ్ఞుడు కనుగొనెను.

గోలకొండ పత్రిక
ప్రభవనామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౧౧
శనివారము

రక్షణము

గత సంచిక యందు భూపరిపాలనము గూర్చి విమర్శించి యుంటిమి. రెండవ భాగమగు రక్షణము గూర్చి ఇపుడు నివేదించుటకు ప్రయత్నించెదము.

శాసన సభ రాజా వైజనాథ్ ఎం.ఏ. ఎల్ ఎల్. బి. గారు శాసన శాఖ కార్యదర్శిగా నుండిరి. ఈ శాఖా పరిపాలనము నందు నివేదికా కాలమున నేమియు మార్పులు జరుగ లేదు. పూర్వమువలెనె ౨౦ మంది శాసన సభ్యులుండిరి. [illegible] శాసన సభా సమావేశములును, [illegible] ఉపసంఘ సభలును జరిగినవి. సభ వారిచే జంతు హింసా నివారక చట్టము, కాపీ రైటు చట్టము, రేల్వే చట్టము, ఆబ్కారీ చట్టము, ఆమోదింపబడినవి. ఆస్తి చట్టము, విద్యుచ్ఛక్తి, పురపాలక చట్టములు మొదలగునవి సంఘము వారి ఆలోచనయందుండెను. రు ౭౨౫౭ లు శాఖకు అయిన వ్యయము.

న్యాయ నవాబు మిర్జా [illegible] జంగు బహాదూర్ ఉన్నత న్యాయ సభ ప్రధాన న్యాయమూర్తిగనుండిరి. ౧౪౬ గురు న్యాయాధికారులు (Civil Judges) ఉండిరి. ౨౯౯౨౨ అభియోగములు న్యాయస్థానములకు తేబడినవి. ఇవి ౧౨౯, ౬౯, ౧౯౬ రూపాయలవి. పరిష్కరింపబడినవి [illegible] అభియోగములు [illegible] వానిలో ౫౦౦౭౨ పరిష్కారము చేయబడినవి. [illegible] గురు ఋణములు పుచ్చుకొన్నవారు జైలునందుంచబడిరి; [illegible] గురు అరెస్టు చేయబడిరి. ఆదాయము ౧౨౦౧౮౧౭ రూపాయలు. ఇందు కోర్టుఫీసును, జుర్మానాలును చేరియున్నవి. నివేదికా సంవత్సరమున హైదరాబాదు నందొక లా క్లాసు Law Class ను, ఔరంగాబాదునందొక కమిటీయును నుండెను. విద్యార్థుల సంఖ్య [illegible] న్యాయవాది పరీక్షయందు [illegible] అభ్యర్థులు చేరియుండిరి. ఒకరు మొదటి తరగతియందును, [illegible] గురు

మూడవ తరగతియందును కృతార్థులయిరి. ముల్కీ పరీక్షయందు [illegible] గురిలో ౩ గురును, [illegible] మైదారీ పరీక్షయందు [illegible] గురిలో ౩ గురును, ఉత్తీర్ణులయిరి.

ఫౌజ్దారి నివేదికా సంవత్సరమున ౧౪౭ గురు న్యాయాధికారులుండిరి. ౩౧౧౮౩ అభియోగములు తేబడినవి. గత సంవత్సరము మిగిలినవి ౩౩౭౨ పరిష్కరింపబడినవి. తొమ్మిది సెషన్సు కోర్టులుండెను. వానిలో ౧౬౦ అభియోగములు తీర్మానింపబడినవి. [illegible] గురికి జీవితాంతర శిక్షవేయబడినది. ఆదాయము [illegible] రూపాయలు. ఫౌజ్దారి, దివానీనుండి వచ్చిన మొత్తమాదాయము రు౧౬౨౧ [illegible] లు. వ్యయము రు౨౧౨౮౦౨౦లు.

నగర రక్షక శాఖ ఈశాఖానివేదిక లోగ విమర్శింపబడినది. కాన ఇపుడు నివేదించుటనవసరము.

జిల్లా రక్షక శాఖ నవాబు మహమ్మదు నవాజుజంగ్ బహాదూర్ శాఖాధ్యక్షులుగ నుండిరి. జిల్లాల రక్షక శాఖ సిబ్బందియందు [illegible] అధికారులును, భటులును కలసి యుండిరి. మొత్తము నేరముల సంఖ్య [illegible]. చిల్లర నేరములు [illegible], దొంగతనములు [illegible], డాకాలు [illegible]. రు ౩౬౯౭౬౭ ఆస్తి దొంగిలింపబడినది. అందు రు [illegible] లు మొత్తము కనుగొనబడినది. అపరాధ పరిశోధక నేరములు ౧౮౦. రు [illegible] ఆస్తి అపరాధ పరిశోధకులచే కనుగొనబడినది. పోలీసు ట్రేయినింగుస్కూలునకు మనోహర లాలుగారు బి. ఏ. గారు ప్రధానోపాధ్యాయులుగ నుండిరి. [illegible] గురు భటులు [illegible] తరగతియందు [illegible]. మొత్తము పాఠశాలయందు [illegible] గురు అధికారుల తరగతియందును, [illegible] గురు భటుల తరగతియందున్నారు. వైద్య పరీక్షయందు [illegible] కృతార్థులయిరి. సంక్షిప్తలేఖన పరీక్షయందు [illegible] గురిలో [illegible] కృతార్థులయిరి. పిక్కు [illegible] సైన్యమునందు [illegible] భటులుగలరు. దీనికయిన వ్యయము రు [illegible] లు. ఈసంవత్సరము రిసాలెదారు నియమింపబడెను. పోలీసు బాలుర పాఠశాలయందు [illegible] బాలురు చదువుచున్నారు. మిడిలు పరీక్షలో [illegible] మందిచేరి [illegible] గురు కృతార్థులయిరి. దీనికగు వ్యయము రు [illegible] లు. ఇందుకు రు [illegible] ప్రభుత్వము వారు

సహాయము చేయుచున్నారు. ఈ శాఖకయిన మొత్తము వ్యయము రు౩౬౯౬౦,౨౮౯ లు.

కారాగృహములు ఈశాఖా జిల్లారక్షక శాఖాధ్యక్షుల, అధీనము నందే యుండెను. నాలుగు కేంద్ర చెరసాలలును, ౧౪ జిల్లా చెరసాలలును గలవు. [illegible] జైలులయందున్న ఖైదీలు సంవత్సరాంతమున ౧౮౮ [illegible] గురు ఖైదీలు విడుదల చేయబడిరి. జాల్నా రిఫార్మెటరీ Reformatory పాఠశాల యందు ౧౯ విద్యార్థులుండిరి. వారిలో ౬ గురు విడుదల చేయబడిరి. ౧౦౧ ఖైదీలకు ఉర్దు, మహారాష్ట్రము, కన్నడము, ఆంధ్రము నేర్పబడినది. [illegible] గురికి నీతి మతవిద్య గఱపబడినది. దొమపల్లి కుష్ఠరోగ నివారణ శాలయందు ౬ బందితులుండిరి. మొత్తము వ్యయము రు॥ ౪౩౩౮౬౨ లు. ఖైదీల కష్టము వలన వచ్చిన ఆదాయము రు॥ ౧౬౩౯౧౯ లు.

రిజిస్ట్రేషన్ నవాబ్ మీర్ ఫేయిజు రహమాన్ సా॥ శాఖాధ్యక్షులుగ నుండిరి. రాష్ట్రమంతటను ౨౪ రిజిస్ట్రారులును, ౧౪౧ సబురిజిస్ట్రారులును గలరు. రిజస్ట్రేషన్ చేయబడిన వాని సంఖ్య [illegible] ౩౯౬. ఆస్తులు మార్చుకొనబడు మొదలగు వానికి సంబంధించినవి రు ౩౧౯౯౯౨౯ లవి రిజిస్టర్ చేయబడినవి. మొత్తమాదాయము రు॥ ౯౬౦౭౯౦ లు, వ్యయము ౩౮౯౦౦౮లు.

నగర పారిశుధ్య సంఘము డాక్టరు హామీదలీ సా॥ ఎల్.ఆర్.సి.పి. ఈసంఘమునకు కమిష్నరుగా నుండిరి. ఆదాయము రు॥ [illegible] లు. వ్యయము రు॥ [illegible]. సంఘమువారి ఆధీనమున ౧౨౯ మైళ్ళ ౭ ఫర్లాంగుల రోడ్లుండెను. [illegible] అడుగుల పొడవుగల మురికి కాలువలు కట్టబడినవి. ౧౧ మైళ్ళరోడ్లు నందు విద్యుచ్ఛక్తి దీపములు మార్చబడినవి. [illegible] దీపములుండెను. [illegible] అడుగుల పొడుగు రోడ్లను నీటిచిమ్మి చేయబడినవి. దీనికయిన వ్యయము రు॥ ౧౩౯౯౧ లు. మ్యునిసపలు సరిహద్దులయందు పరుశురామ్ ప్రీతిచే రు॥ [illegible] లు నష్టము సంభవించినది. [illegible] కుక్కలు చంపబడినవి. కసాయిఖానాయందు [illegible] గొఱ్ఱెలును, ౧౦౩౯౬౭ పశువులును నరకబడినవి.

లోకల్ ఫండ్సు జిల్లా బోర్డులు ౧౪ తాలూకా బోర్డులు సంఖ్య ౧౦౨. ప్రతిజిల్లా బోర్డునందు ౭ గురు అధికారులును,

౯ గురు అధికారేతర ప్రతినిధులును గలరు. తాలూకా బోర్డులందు ౪ గురు అధికారులును, ౪ గురు అధికారేతర సభ్యులును గలరు. జిల్లా బోర్డునకు ప్రధాన తాలూక్దారు అధ్యక్షుడు. తాలూకా బోర్డునకు తహసీల్దారు. బోర్డులు సహాయము చేయుచున్న పాఠశాలలు ౧౦౫౩, వారే నడుపుచున్నవి ౯౧౨. విద్యకై ఆదాయ వసూలయిన ధనము రు ౩౯౯౯౩౪ లు. ఇందు వ్యయపరచిన మొత్తము రు ౩౧౨౨౬౩ లు. ౧౧౧ ఆసుపత్రులు గలవు. వీనికి రు ౨౦౫౪౧౩ వ్యయమగుచున్నది. వైద్యనిధి రు ౨౬౬౭౨౩. భవనములు, రోడ్లు మరమ్మతులకు రు. ౬౬౭౯౬౬ లు. ఈ నిధికి వసూలగు మొత్తము రు ౯౪౯౪౭౫ లు. నిజామాబాదునందు ౨౫ వేల రూపాయిలు వ్యయపరచి నీటి వసతులు గల్పించబడినవి. జిల్లాలన్నిటిలోను నీటి వసతుల కొఱకు వెచ్చింపబడిన మొత్తము రు ౯౦౯౯౯ లు. మొత్తమాదాయము రు ౨౪౨౬౭౧ లు. వ్యయము రు ౧౯౯౯౭౬.

సైన్యము: లెఫ్టినెంటు కర్నల్ సర్ అఫ్సరుల్ ముల్కు బహాదురు కె. సి. ఐ. ఇ. ప్రధాన సేనా నాయకుడుగను, మేజర్ ఉమ్మానుయారజ్జాలా బహాదుర్ సేనా నాయకుడుగను ఉండిరి. సైనికుల సంఖ్య ౭౧౧౨, ఈ శాఖకగు ఖర్చు రు ౩౯౫౨౫౬౭ లు. జమేదారీ పద్ధతి తొలగించి సైనిక కళాశాల స్థాపనము శ్రీనిజాం ప్రభువు గారిచే అంగీకరింపబడినది. జాగీర్దారులు, రాజుల సైనిక దళము యువరాజగు నవాబు షుజాఅతలీఖాన్ మొఅజ్జంజా బహాదురు నాయకత్వమున స్థాపింపబడినది.

నజం జమియ్యతునకు మిర్జా యాసీరు బేగు వారు రెండు మాసముల వఱకు అధ్యక్షులుగ నుండిరి. పిమ్మట ప్రభువుగారి ఆజ్ఞానుసారము మౌల్వీ మహమ్మదొస్మాన్ గారు అధ్యక్షులుగ నియమితులయిరి. ఉద్యోగుల సంఖ్య ౧౨౫౪౯. ఈ శాఖకగు వ్యయము రు ౭౨౧౨౫౪౯౦ లు. మొత్తముపైన సైనిక శాఖ అంతటికిని రు ౬౮౯౧౦ లు వ్యయమయినది.

శాసన సభ పూర్వపు పద్ధతిపైననే యున్నది. ప్రజా ప్రతినిధులకు స్థానమొసంగబడలేదు. దయామయులగు మన ప్రభువుగారు ప్రజాప్రతినిధి సభ చేయుటకొఱకు ఫర్మానా చేసియుండిరి. దానిననుసరించి ఒక యూనియన్ సంఘము మేల్పని నివేదిక సిద్ధముచేసెను. కాని యింతవఱకు ప్రభువుగారి యాలోచనందే గలదు. హైదరాబాదు రాజ్యాంగ శాసన సభవారొక మహాజరు పంపుకొని యుండిరి. ఆప్రకారము శాసన సభను సంస్కరించవలసి యున్నది.

ఫౌజ్దారీ, దివానీ, అభియోగములు ఈసంవత్సరమున హెచ్చినట్లు గాన్పించుచున్నది. ఉన్నతన్యాయసభవారిట్టి అభియోగముల సంఖ్య హెచ్చకుండునటుల నూతన శాసనములు చేయనెంచిరని వినియుంటిమి; కాని వారేవిధాన మవలంబించిరో తెలియుటలేదు.

జిల్లాల రక్షక శాఖయందు ప్రభువుగారి ఫర్మానుసారము వర్తించునట్లు తగు కట్టుదిట్టములు జేసి ప్రజల ఇబ్బందులు కొసెఁగరని పతత్శాఖాధ్యక్షులగు ఆర్మ్‌స్ట్రాంగు గారిని కోరుచున్నాము.

హైదరాబాదు మునిసిపాలిటీ పరిపాలనము గూడ ప్రజలహస్తగతము కాలేదు. ఇటీవల నూతన చట్టము ప్రవేశపెట్టబడినది. అది త్వరలో అంగీకరింపబడి అమలు జరుపబడునని నమ్మెదము. అయినను దానియందున్న కొన్ని లోపములు సవరించి ప్రవేశపెట్టబడ గోరుచున్నాము. దీనితో పాటు జిల్లాలయందలి లోకలుబోర్డుల పరిపాలనము బ్రిటిష్ ఇండియా యందువలె సంస్కరించిన బాగుండునని మేము సూచించుచున్నాము. నిజాంరాష్ట్రము ఇతర నాగరిక రాష్ట్రములలో ఏవిషయమందైనను వెనుకబడి యుండలేదు. ప్రభుత్వము వారు ప్రజలు విద్యావంతులయిన పిమ్మట వారికి హక్కులొసంగబడునని సూచించి యుండిరి. ఇపుడు ఉస్మానియా విశ్వ విద్యాలయము వలన విద్యార్థుల సంఖ్య హెచ్చుచున్నది. అట్టియెడ ప్రభుత్వము వారీ విషయమున తమ భారము తగ్గించుకొను సమయము వచ్చినది. రాష్ట్రమంతటను పారిశుధ్య విషయమునందెక్కువ శ్రద్ధ గైకొనవలసి యున్నది. ఏర్పాట్లు చక్కగ లేకుండుటచే ప్రతి సంవత్సరము అంటు వ్యాధులు వ్యాపించుచున్నవి. ప్రజల ఆరోగ్యము చెడిపోవుచున్నది. జిల్లాలయందు సంచార ఆరోగ్యాధికారుల నియమించినచో యెంతయో మేలు కలుగును. అచటచట కొన్ని ఆసుపత్రులు గలవు. వానికి మందుల కొఱకు తగు ధనమివ్వబడుటలేదు. వైద్యులు మందులు లేవని రోగుల తిరుగ గొట్టెదరు. ఆసుపత్రులయందు నిలువ యుండగ ఏల ఔషధములకై వెచ్చింపబడదో తెలియకున్నది. క్రింది యుద్యోగులు పై అధికారులకు తెలుపకుండుటచే అట్లయి యుండవచ్చును. ఇంతియకాక జిల్లాలయందు నీటివసతి చేయవలసి యున్నది. కొన్ని తాలూకాలలో రోడ్డు సెస్సు పట్టీ వసూలు చేయబడినను దీపములు పెట్టుటలేదు. పుర పారిశుద్ధ్యము కొఱకు యుద్యోగులున్నను అధికారుల అశ్రద్ధ వలన పని జరుగుటలేదు. ధనము మాత్రము వ్యయమగుచున్నది. ఈ శాఖయందు జూచినచో అన్ని స్వల్ప విషయములే కాననగును. ఇవియే ఆరోగ్యమునకు ముఖ్య విషయములు. కాన ఆయా శాఖాధ్యక్షులు తగుశ్రద్ధ వహించెదరని కోరుచున్నాము.

వ్యాఖ్యలు

భారత దేశమునకవమానము

ఎడింబరాపట్టణమున భారత విద్యార్థులు నాటక శాలలు మొదలగు వినోద, విహార గృహములందు ప్రవేశించ గూడదని యుత్తరువు చేయబడినది. ఈవిషయమై పార్లమెంటునందు సక్లతువాలాగారు చర్చించగ వింటర్టన్ ప్రభువు మౌనము వహించియుండెను. భారతదేశము గూర్చి పౌరుష పదభాషాయను వాదికొలదో దీనివలన తెల్లమగుచున్నది. పార్లమెంటుదేశ సభా ప్రతినిధులు విచిత్ర వాదము చేయుచున్నారు. నాటకశాలలు కొన్ని స్వార్థ ప్రయోజనముల కొఱకు స్థాపింపబడినవట. కంపెనీవారి కోరికకే గనక ఆ యాజమాన్యమందున్నవారి ప్రయోజనము నెరవేరునట్లు చేయుటకు వారికి హక్కుగలదని ఒక సభ్యుడు నుడివెను. సంక్షేపముగా వీరు ... పైని నిలిచి యున్నారు. భారతీయులు ... అస్పృశ్యులుగ గణించు సంస్థలకు, ఇతర దేశములందు వారి అంటరానివారుగనే పరిగణింతురు. ఇంతియగాక భారతీయులు బ్రిటిష్ ప్రభుత్వమునకు సామంతులై యున్నారు. ఇట్టిదానియందు స్వేచ్ఛగల శ్వేత జాతులవారు పరిహాసముగ చూచెదరు?

స్వేచ్ఛపై దాడి

ఈజిప్టు సంరక్షణార్థమై బ్రిటిషు ప్రభుత్వము వారు యుద్ధ నౌకలు బంపియున్నారు. దీనికి కారణము సూయిజు కాలువ రక్షణమని విదేశాంగ మంత్రియగు చేంబర్లేను గారు నుడువుచున్నారు. ఈజిప్టునకు స్వాతంత్ర్యము

సహకార సంఘముల సమావేశము

౭, ౮ అమర్దాదు (౧౩, ౧౪ జూన్) తేదులయందు
వాణిజ్య పరిశ్రమల శాఖాధ్యక్షులగు
మిస్టర్ కాలిన్సు ఐ. సి. యస్. గారి యాజమాన్యమున జరుగును.
ఉద్యమాభిమానులందఱు దయచేయ ప్రార్థితులు

వేంకట రామారెడ్డి కొత్వాలు
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

సంగబడినది. కాని బ్రిటిషు ప్రభుత్వము సైన్యము తన హస్తగతము చేసికొనియున్నది. జాతీయ వాదులు సైన్యము చేజిక్కించుకొనని సిది స్వరాజ్యము లేదని అభిప్రాయపడియున్నారు. అందుచే అసెంబ్లీయందు అధిక సంఖ్యాకులు చేరి తీర్మానించుటకు ప్రయత్నములు సలుపుచున్నారు. వారు తీర్మానించి యేమి చేయుదురో యని భీతిజెంది యుద్ధ నౌకలు పంపబడినవి. విదేశములతో బ్రిటిషు వారి సంబంధము నానాటికి చెడుచున్నది. ఇందుచే ప్రపంచ శాంతి చేకూరుట లేదు. ముందేమి కల్గునో చూడవలయును.

చీనాకు సహాయము

గత నెలలలో జరిగిన కాంగ్రెసు వర్కింగు కమిటీయందు చీనా దేశమునకు వైద్య సహాయము చేయవలయునని తీర్మానింపబడినది. తననుగుణముగ ఒక వైద్య సంఘము పంపుటకై ప్రయత్నములు జరుగుచున్నవి. పార్లీకరుగారీ విషయమై చాల కృషిచేయుచున్నారు. మేధావంతులగు డాక్టరులు చీనాకు పోవుటకు దరఖాస్తులు పంపుకొనుచున్నారట. గోస్వామిగారు పాసు పోర్టుల కొఱకు ప్రయత్నించుచున్నారు. ప్రభుత్వమువారు తప్పక సహాయము చేయుదురని నమ్ముచున్నాము. సలయున ఈ సంఘమువారు సంగ్రామమునందు గాయపడిన వారికి వైద్య సహాయము చేయుదురు. రోగులే దేశీయులయినను ఒకటే కదా! భారత దేశమునను న్నను, చీనా దేశమునను న్నను, మరియే దేశమున నున్నను, వారు తగు సహాయము పొందదగిన వారే.

పట్టు పైపన్ను

ఇండియా ప్రభుత్వమువారు విదేశముల నుండి దిగుమతియగు కృత్రిమ పట్టుపై దిగుమతి సుంకము తొలగించెదరని తెలియుచున్నది. ఈ మువలన భారత కోశాగారమునకు ౧౧ లక్షలకన్న మించిన ఆదాయము కలిగించుటయే గాక దేశీయ పట్టు పరిశ్రమకు రక్షణ మొసగుచుండెను. ఇట్టి సుంకమును తొలగించుట వలన ప్రభుత్వమునకును, పరిశ్రమలకును నష్టమే వాటిల్లగలదు. కృత్రిమ పట్టును స్వేచ్ఛగా దేశమునకు రానిచ్చినచో దేశీయ పరిశ్రమకు నష్టము వాటిల్లునని అనుచున్నారు. ఏలయన కృత్రిమ పట్టు భారత దేశమునందు కూడ గలదట. ఈ విచిత్ర వాదముల వలననే భారతీయులు మోసపోయి పరిశ్రమలు నశింపజేసికొనుచున్నారు. ఇక నయినను మేల్కొని ఆర్థిక స్వాతంత్ర్యము బడయుటకై కృషిసలుపుట శ్రేయస్కరము.

హిందూ మహమ్మదీయ మైత్రి

డాక్టరు అన్సారీగారు పూర్వము నుండియు ఇరు తెగలయందు సద్భావము పెంపొందజేయుటకు నిరంతరము పాటుబడుచున్నారు. కాని ప్రజలు వారి బోధల పెడచెవి బెట్టుటచే కష్టముల పాలగుచున్నారు. అన్సారిగారు బక్రీదు పండుగ సందర్భమున డిల్లీయున్నగు పట్టణములలో కలహములు జరుగుండ ప్రయత్నించుచున్నారు. అన్సారి, అజ్మలుఖాన్ బోలు నాయకులు హిందూ మహమ్మదీయ మైత్రికై కృషిసలుపుచుండ వేరొక సంఘము ద్వేషభావములు పెంపొందించుచుండుట దేశ దురదృష్టము హిందూ మహమ్మదీయ కలహములకు ముఖ్య కారణములు రాజకీయములయి యున్నవి. రాజకీయ కారణములేమత కారణములగుచున్నవి. కనుక అన్సారిగారు బొంబాయిలో చేయబడిన తీర్మానము ప్రజలలో వ్యాప్తిగావించిన చాల మేలు కలుగగలదు. “మహమ్మదీయులు గోవును బలియివ్వదలచిన హిందువుల మనసు నొవ్వకుండ యివ్వవచ్చును” అని డాక్టరు గారు సెలవిచ్చిరి. రెండు జాతులవారు సుహృద్భావముతో మెలంగిన అన్నియు సమసిపోగలవు. మొదలు వారల హృదయములు ప్రేమనిలయములు కావలసియున్నవి. అట్లు మారినచో అన్నియు చక్కబడును. దేశాభివృద్ధికి మార్గ మేర్పడును. ఈ బక్రీదు పండుగ దేశమంతటను శాంతయుతముగ జరిగిపోవుగాక!

రావుబహద్దరు చింతామణిరావు వైద్య ఎం ఏ. ఎల్ ఎల్. బి.గారు

వైదర్భసాహిత్య సమ్మేళనమునకు అధ్యక్షులుగా దయచేసిన ఈ మహాశయులు బొంబాయి సమీపమునసున్న శాహాపుర నగరవాస్తవ్యులు. విశ్వవిద్యాలయమున అద్భుత మేధావంతులుగా అన్ని పరీక్షలలో నుత్తీర్ణులైనవారు. మహారాష్ట్రమునందు విఖ్యాత వాఙ్మయసేవా ధురంధరులు. ఆంగ్లమున మహాభారత సమీక్షణము, రామాయణసమస్య, స్మృతికాలపు హిందువ్యాఖ్యలు హిందూసంస్కృతి, మహాయుగమున్నగు అత్యుత్తములగు గ్రంథరాజములరచించి ఖ్యాతిగాంచినవారు. వీరి అధ్యక్షకోపన్యాసములోని విషయములు ముందు పత్రికలో ప్రకటింప యత్నించెదము. వీరియధ్యక్షతతో సమ్మేళనము జయప్రదముగా జరుగుగాక!

రెడ్డి బోర్డింగునకు విరాళములు

చెల్లించినవారు

శ్రీయుత	వీరవోలు పుట్టారెడ్డిగారు గ్రామము మట్టూరు తా॥ నల్లగొండ	2—0—0
,,	వెజెర రాఘవరెడ్డిగారు వకీలు సూర్యాపేట జిల్లా నల్లగొండ	25—0—0
,,	అనంతారెడ్డిగారు గ్రామము గడ్డిపెల్లి తా॥ హుజూరు నగరము జిల్లా నల్లగొండ	25—0—0
,,	నారెడ్డి మర్గారెడ్డిగారు మ॥ యిమాంపేట తా॥ సూర్యాపేట జిల్లా నల్లగొండ	2—0—0
,,	పుట్టారామురెడ్డి గారు మ॥ యిమాంపేట తా॥ సూర్యాపేట జిల్లా నల్లగొండ	2—0—0
	మొత్తము రు॥	56—0—0

పైవారి యౌదార్యమునకును, కులాభిమానమునకును రెడ్డిహాస్టలు సెక్రెటరీ కమిటీపక్షమున కృతజ్ఞతా వందనము లర్పించుచున్నాడను.

సు. ప్రతాపరెడ్డి సెక్రటరీ.

కాలమాన నివేదిక

జూన్ ౪ వ తేదికి అంతమగు వారమున గుల్బర్గా రాయచూరు, మహబూబునగరు, నల్లగొండయందు కొద్దివర్షము కురిసినది. వేసవి పంటలు కోతలు ముగిసినవి. ముందు సేద్యము చేయుటకు భూముల సిద్ధము చేయుచున్నారు. పశువ్యాధి అచటచట గలదు. జిల్లాలయందు గోధుమలు, దొడ్డుబియ్యం, జొన్నలు రూపాయికి క్రమముగ ౪, ౪, ౯ సేర్లు విక్రయించుచున్నారు. నల్లగొండ, రాయచూరు జిల్లాల క్షామనివారణ పనులయందు ౪౫౦౦ కూలివాండ్లు పనిచేయుచున్నారు.

రాష్ట్రీయ వార్తలు

సికింద్రాబాదు

దక్కన్ మానవ సేవా కార్యదర్శియగు శ్రీమల్లి నరసింహారావు, మద్దుల విశ్వనాథముగారును కలసి, దక్కన్ సనాతన హిందూ ఆధ్యాత్మిక జాతీయ స్మృతి సభను సికింద్రాబాదు పురమున క్రిందటి ఆదివారము ౧౫—౫—౨౭ తేదిన స్థాపించిరి. అందులకు మద్దుల విశ్వనాథముగారు కార్యదర్శిగ నుండుటకు దయతో నంగీకరించిరి

గద్వాల

(స్వకీయ విలేఖరి)

వివాహ మహోత్సవము

శ్రీ గద్వాల మహారాణీగారి పెద్ద కుమార్తె యయిన శ్రీరాణీ వరలక్ష్మీ దేవమ్మగారికిని శ్రీరాజా రాజేశ్వరరావు కుమారులగు సోమేశ్వరరావు గారికిని వివాహ మహోత్సవము చాల యుత్కృష్టముగా మొన్న యాదివారము రాత్రి జరిగెను. వివాహమునకు శ్రీ వనపర్తి రాజాగారును శ్రీ అమరచింత రాజాగారును శ్రీ గోపాలపేట రాజాగారును ఇంకను అనేక జాగీర్దారులు, దేశముఖులు, మున్నగు మహాశయులును విచ్చేసి యుండిరి. అందరిని తగురీతుల గౌరవించిరి. నగరము తెయు బాగుగా నలంకరించ బడియుండెను. నచ్చిన వారందరికిని భోజనములవట్లు మర్యాదలు జరిగెను. నగరమంతయు చూడవచ్చిన ప్రజలచే నిండియుండెను. అనేక ప్రదేశములనుండి ప్రసిద్ధమైన భోగము మేళములు వచ్చియుండెను. విద్యాధికులగు పండితులును బ్రాహ్మణులును మున్నగు వారసంఖ్యాకముగా వచ్చియుండిరి. సోమవారము రాత్రి దర్బారు కచ్చేరిలో "తోష్టి" జరిగెను. రాజాలు మున్నగు పెద్దలు తమ తమ కానుకలు సమర్పించిరి.

రంగశాయి పేట

(ప్రత్యేక విలేఖరి)

గురునవరాత్రములు

శి. శే. బ్ర శ్రీ శేతవబోట్ల నృసింహశాస్త్రి గారి జ్ఞాపకార్థము వారి కొమారుడైన బ్ర. శ్రీ శేతవబోట్ల రామచంద్రయ్య గారు పాదుక ప్రకారము జ్యేష్ఠ శు॥ ౨ బుధవారము నుండి అతి వైభవముగా గురునవరాత్రములు జరుపుచున్నారు. ఈ సందర్భమున ప్రతిదినము అన్నదానము భజన, పురాణ కాలక్షేపము జరుగుచున్నది. జ్యేష్ఠ శు॥ ౧౦ నాడు శ్రీవారి ఉత్సవము జరుగును. అదినము గురుప్రసాదమును స్వీకరించుటకై శిష్యులందరు విచ్చేయుదురు.

పురాణ కాలక్షేపము

బ్ర. శ్రీ గంగుల వెంకటరామ నారాయణ శాస్త్రిగారు ప్రతిదినము సాయంత్రము పురాణ కాలక్షేపముచేసి భక్తుల నానంద పరచుచున్నారు.

సప్తాహము

బూర్గుల గ్రామమున సప్తాహము బూర్గుల శ్రీనివాసరావు మల్లె గారిచే జరిపింప బడినది. ఏడు రోజులు అందరికిని అన్నదానము చేసిరి. ఒక వేయి రూపాయలు ఖర్చు అయినట్లు తెలియుచున్నది.

ఒక పురవాసి

పుస్తక పరీక్షణ

[illegible]

ఉచితము

[illegible]

గోలకొండ ప్రెస్
హైదరాబాదు.

వైజునాథ్ తెంపు కంపెనీ.

[illegible]

కౌన్నాల్ తాలూకా పరిస్థితులు

[illegible]

[illegible]

బాగుగా పరిశీలించుడు!　　బాగుగా విచారించుడు.

సులోచనములు.



మనుష్యదేహమునకు మొదటి అలంకార వస్తువేది. ఈ సంగతి మీరెప్పుడైన యోచించితిరా: అట్టి వస్తువు రోగ నివారకమై దోష నివారకమై గాంచుట తనకు యెల్లరులకు విశదమే గదా.

"సర్వేంద్రియాణాం నయనం ప్రధానం"

కన్నులు!　　కన్నులు!　　కన్నులు!

మీ ఆరోగ్యతకెంత హాని భూతమో ఆలోచించితిరా? అట్టి కన్నుల యందెట్టి రోగముండినను చూత్వాతము సంభవించునటుండి అతిత్వరగ నలతి పొవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగములను నిమ్మళించు మందు యెద్ది? ఈ రోగములు దూరమగుటకు చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మావద్ద పూర్తి గ్యారంటీతో దొరుకును.

రావత్ సులోచనములు కంపిని,
జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

నవ్వులగని

ఇది మా హాస్యవల్లరీ గ్రంధమాల యొక్క ప్రధమ పుష్పము. బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీ నరసింహం గారిచే నూతనముగ వ్రాయబడినది. పొట్టపగులునట్లు నవ్వు పుట్టించు అనేక గాధలు గల యపూర్వ గ్రంధరాజము. ఎల్లప్పుడు ప్రతి ఆంధ్రుని దగ్గర నుంచుకొనదగిన యుత్తమ స్నేహితుని వంటి యీ గ్రంధము వెల —

మా గ్రంధమాలా చందాదారులకు పోస్టేజీ గాక రు 1—0—0 ఇతరులకు పోస్టేజీ గాక రు 1—[illegible] మా గ్రంధమాలకు చందాదారులుగా చేరగోరు వారు నాలుగణాలు ప్రవేశ రుసుము పంపవలెను. సంవత్సరమునకు ౪ గ్రంధములు వెలువడును. ప్రతి గ్రంధమును చందాదారులకు వి. పి. గా పంపు చుందుము.

మేనేజరు
హాస్యవల్లరీ గ్రంధమాల
రాజమండ్రి.

ఉత్తమ గ్రంధములు.

ఇదివరకు పండితులకు మాత్రమే దొరుకు చుండెడివి.

ప్రాచీన కవుల కృతులు.

సూతసంహిత—పట్టమెట్ట సోమనాధకవి	వెల ౨—౦—౦
(౫౦౦ పుటల మోక్ష గ్రంధము)	
బ్రహ్మోత్తర ఖండము	,, ౧—౮—౦
సత్యక్రవక్తి చరిత్రము ప్రౌఢకవి మల్లారెడ్డి	వెల ౧—౦—౦
పద్మ పురాణము ,,	,, ౧—౨—౦

వెలలన్నియు తగ్గాయిచే.

కలయువారి క్రింది విలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.　　మేనేజర్

గోలకొండ పత్రికా కార్యాలయము
త్రూపుబజారు హైద్రాబాదు దక్కను

విత్తనములు

వర్షకాలపు మొలకలు

అన్ని కూరగాయల పువ్వువిత్తనము లమ్మబడును. మొలక లగూర్చి అర్డరులను తీసుకొనబడును. తోటలు వేయువిధములు తెలిపెదము. అన్ని విధముల వృక్షముల గూర్చి సలహానిత్తుము. వెలలు వెలపుపట్టికకు వ్రాయుడు.

ఎం. ఆర్. సిద్దరామయ్య ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్ (లండను)
తో ట వ్యవసాయ నిపుణుడు.
హాయినిస హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్,
బులెటిన్ ఆఫీసు సమీపము,
౧౨౦. జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు.

ఉపయోగించుడు

"ఇలియాస్ కంపెనీ"

యొక్క—

హిందూ దేశమందు మిక్కిలి ప్రశంసింపబడిన, మేలైన, మంచి సువాసనగల, అన్నిరకముల తేయాకు, తేయాకుపొడి ప్రతి దుకాణమునందు దొరకును.

ఏజంట్—గోకుల్దాసు మాస్టర్

౨౧౦౫ తారాదేవీ స్ట్రీటు
సికింద్రాబాదు (దక్కన్.)

రబ్బరు స్టాంపులు



మావద్ద అన్ని విధముల రబ్బరు స్టాంపులు మేలైనవి చాలా చౌక ధరలకు తయారు చేయబడును. నమూనాల పట్టిక ఉచితము

మ. జవహర్ కంపెని, రబ్బరుస్టాంపు మేకర్సు,
పోస్టాఫీసు సమీపము, మార్కెటు రోడ్డు
హైద్రాబాదు

పిండీలు

తరగతి తెనుగు సనాతన ధర్మము.
ము శాస్త్రిమండలి అన్ని పాఠశాలలోను చదువబడుచున్న అత్యుత్తమ వేదాంత గ్రంధము.　　వెల. 1-0-0
హారలాలు (చిత్రకథలు)　　,, 1-0-0

ములుగు వెంకటరమణయ్య,
ఖమ్మంమెట్టు (నిజాం.)

రెడ్డికుల నిర్ణయచంద్రిక.

ఆంధ్రభాషా పోషకులును దోమకొండ సంస్థానాధీశ్వరులు నగు శ్రీ రాజా రాజేశ్వరరావు బహద్దరు గారు బహుధనము వ్యయముచేసి శ్రీమాన్ శేషాద్రి రమణ కవులు శతావధానులు శ్రీమాన్ పిల్లమర్రి వేంకటకృష్ణ కవి, మడకొండ వీ విద్వద్గ్రంధములతో వివిధాధారములతో రెడ్డిములు క్షత్రియులని సప్రమాణముగ నిర్ణయించి వ్రాయించిన గ్రంధము ముద్రింపబడినది. కావలసినవారికిట్టి అచ్చైనది వ్రాసిన సరసమైనవెలకు వి. పి. ద్వారా పంపబడును.

గోలకొండ ప్రెస్
త్రూపు బజారు,
హైదరాబాదు దక్కన్

జగత్ప్రసిద్ధి చెందినది　　రిజిష్టరు చేయబడినది.

కామినియా నూనె.

ఉష్ణప్రదేశములకిది ఆవశ్యకమైన నూనె. ఇది వెంట్రుకలు ఊడిపోకుండ కాపాడును. వాటివృద్ధిని, పొడుగును కలిగించును. వెంట్రుకలను నల్లగా వుంచును. ... మనస్సును చల్లబరచును. ... మానసికదౌర్బల్యమును నివారించును.

దీనియందు మనోహరమైన సువాసనగలదు. ఉపయోగించిన తరువాత మెదడుకు ఉత్సాహమును, ఉల్లాసమును కలిగించును.

హెచ్చరిక:— కామినియానూనె ప్రతి పట్టణమందును, గ్రామమందును, ప్రతి నాగరికతగల దుకాణములలో దొరకును. ఇతర అనేకులు తమ నూనెల నిచ్చి "ఇది సరసము, శ్రేష్టమైనది" అని చెప్పుదురు. మీరెట్లు మోసపోకుడు. ఎప్పటికిని కామినియా నూనె తప్పక కొనవలెను.


హోల్ ఏజంట్లు:—
ఆంగ్లో ఇండియన్ డ్రగ్గు అండు కెమికల్ కంపెని
౭౨౬ [illegible] మార్కెట్టు బొంబాయి

హోల్ ఏజంట్లు:—
పూర్ణానందదాస్ రంఛోడుదాస్
చార్ మినారు
హైదరాబాదు

ప్రభుత్వావసరములు పూర్తిజేయును.

ప్రపంచము నందన్ని సంస్థలును డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లను ఉపయోగించును. జమైకాలోని కింగ్స్టను నందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును, తపాలు శాఖ వారును ఆస్ట్రేలియా వంటి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువయే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును,* బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారియని విరూకే తేటపడును. అందుచేతను ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మన్నికైనవియును, తక్కువ వ్యయమునకే నినియు, ఏల చెప్పెదరు.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The Post Offices at Kingston, Jamaica; at Bombay, India; at Capetown, South Africa; and several government departments in Australia—to mention only a few.

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.

Dodge Brothers Screen Commercial Car - - -
Dodge Brothers Touring Car - - - - -
Graham Brothers 1-Ton Chassis - - - - - -
Graham Brothers 1½-Ton Chassis - - - - - -
Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ అండు మోటారు లిమిటెడ్.

౧౫౨, ౧౫౩, జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు (దక్కన్).

టెలిగ్రాం:—మోటర్ స్ట్రక్సు. టెలిఫోను నం. ౨౧౮.

DODGE BROTHERS "COMMERCIAL CARS"

REG. No. N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౬-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౮

STAMP.

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn